# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12శనివారం28 డిసెంబర్2024

Digital Edition


## చంద్రబాబుపై రోజా కొత్త సెటైర్లు



ప్రజా గొంతుక డెస్క్ ఎన్నికలకు ముందు సీఎం చంద్రబాబు అరచేతిలో వైకుంఠం చూపారని మాజీ మంత్రి ఆర్కే రోజా ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు నరకం చూపిస్తున్నారని మండిపడ్డారు.వైసీపీ నేతలు, కార్యకర్తలను వేధిస్తున్న కూటమి ప్రభుత్వానికి తాము అధికారంలోకి వస్తే వడ్డీతో సహా చెల్లిస్తాం అని ఆమె హెచ్చరించారు. నగరి నియోజకవర్గం లో భవిష్యత్తు కార్యాచరణ పై నిర్వహించిన సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు రోజా. తప్పు చేసి వైసీపీ ఓడిపోలేదని చెప్పారు రోజా. కూటమి ప్రభుత్వ తప్పుడు ప్రచారం వల్లే ఓడిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.వచ్చే ఎన్నికల్లో భూమన కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కుప్పం సహా 14 స్థానాలను కైవసం చేసుకుంటాం అన్నారు. ఆరు నెలల్లోనే అలీబాబా అరడజను దొంగల్లా మారారని కూటమి ప్రభుత్వం పై రోజా విమర్శలు గుప్పించారు. జగనన్నను ఎందుకు ఓడించామనే పశ్చాత్తాపం ప్రజల్లో కనిపిస్తోందని ఆమె వ్యాఖ్యానించారు.

## సర్పంచ్ ఎన్నికలు జరగనివ్వం



ప్రజా గొంతుక డెస్క్ బంజారా హిల్స్ లోని ఎమ్మెల్సీ కవిత నివాసంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీసీ సంఘాల సమావేశం జరిగింది. సమావేశంలో ముందుగా బీసీ సంఘం నేతలు, ఎమ్మెల్సీ కవిత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు.అనంతరం కామారెడ్డి డిక్లరేషన్, స్థానిక సంస్థలలో బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ సమావేశంలో చర్చించారు.ఆపై ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎన్నికల హడావుడి మొదలైందని.. సర్పంచ్ ఎన్నికలు జరగనివ్వం అన్నారు. బీసీల రిజర్వేషన్లు పెంచకుంటే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనివ్వం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జనాభాలో సగానికిపైగా బీసీలు ఉన్నారు.. కానీ 42 శాతం అని కాంగ్రెస్ ఎలా చెబుతుందో అంతుపట్టడం లేదు.. ఆ 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండానే ఎన్నికలు నిర్వహిస్తారా అన్న అనుమానాలు కలుగుతున్నాయి.. రిజర్వేషన్లు పెంచకుంటే ఎన్నికలు జరగనివ్వం.. మండల కేంద్రాల్లో, జిల్లాల్లో నిరసన ప్రదర్శన చేస్తామని హెచ్చరించారు.

## కొరడాతో కొట్టుకున్న బీజేపీ రాష్ట్ర చీఫ్

ప్రజా గొంతుక డెస్క్ తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అన్నామలై నిన్నటి విలేకరుల సమావేశంలో చేసిన తాను చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నాడు. శుక్రవారం నాడు ఆరుసార్లు కొరడాతో కొట్టుకుని తన వాగ్దానాన్ని నెరవేర్చుకున్నాడు.ఆకుపచ్చ లుంగి ధరించి, అన్నామలై ఒక పొడవాటి, తెల్లటి కొరడాతో బహిరంగంగా కొరడాలతో కొట్టుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇటీవల అన్నా యునివర్సిటీలో విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనపై ప్రభుత్వ తీరుకు నిరసనగా ఆయన ఇలా చేశారు. చొక్కా విప్పి కొరడాతో పలుమార్లు కొట్టుకున్నారు.మరోవైపు డీఎంకేను గద్దె దించే వరకు తాను చెప్పులు వేసుకోనంటూ అన్నామలై నిన్న శపథం చేసిన విషయం తెలిసిందే. అన్నా యూనివర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థినిపై లైంగిక వేధింపుల ఘటన విషయంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు అన్నామలై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "రాష్ట్రంలో పిల్లలు, స్త్రీలకు భద్రత లేదు. యువతిపై లైంగిక వేధింపులకు పాల్పడినవాడు డీఎంకే వ్యక్తే. ఈ డీఎంకేను అధికారం నుంచి దించేవరకూ చెప్పులు కూడా వేసుకోను. రేపటి నుంచి 48 రోజుల పాటు నిరాహార దీక్ష చేయనున్నాను" అని స్పష్టం చేశారు.



## ప్రజా ప్రతినిధులకు టీటీడీ శుభవార్త

ప్రజా గొంతుక డెస్క్ తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు.. తెలంగాణలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు శుభవార్తను అందించింది. వారానికి రెండు సార్లు తెలంగాణ నేతల సిఫార్సు లేఖలు అనుమతించాలని నిర్ణయం టీటీడీ నిర్ణయం తీసుకుంది.అయితే గత ప్రభుత్వ హయాంలో.. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతించకపోవడం పై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చాయి. పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు.. ఇటీవల కాలంలో స్వయంగా తిరుమల తిరుపతి దేవస్థానం సన్నిధిలోనే.. తెలంగాణకు చెందిన ప్రజాప్రతినిధులను చిన్న చూపు చూస్తున్నారని.. తమకు కూడా.. విలువ ఇవ్వాలని విమర్శించారు. వరుసగా ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడంతో టీటీడీ సభ్యులతో చర్చించారు. ఈ క్రమంలో మెజారిటీ సభ్యులు.. తెలంగాణ ప్రజాప్రతినిధులకు కూడా గౌరవం ఇవ్వాలని సూచించినట్లు తెలుస్తోంది. దీంతో టీటీడీ బోర్డు.. వారానికి రెండు సార్లు తెలంగాణ నేతల సిఫార్సు లేఖలు అనుమతించాలని నిర్ణయించినట్లు శుక్రవారం ప్రకటించారు. దీంతో ఇకపై ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలతో వెళ్లే భక్తులకు వారానికి రెండు సార్లు.. దర్శనం చేసుకునే అవకాశం కల్పించనున్నారు.



## శబరిమల ఆలయం మూసివేత




ప్రజా గొంతుక డెస్క్ శబరిమల అయ్యప్ప స్వామి ఆలయం మండల పూజలు ముగియడంతో అధికారులు ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేశారు. భారీ సంఖ్యలో భక్తుల సందర్శనతో ఆలయం సందడిగా కనిపించిన ఈ పూజాకాలం ముగిసింది.ఈ నెల 30న తిరిగి ఆలయ ద్వారాలు తెరుచుకోనున్నాయి. మండల పూజాకాలంలో శబరిమల ఆలయాన్ని దాదాపు 32.50 లక్షల మంది భక్తులు దర్శించుకున్నారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందడానికి దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు.జనవరి 14న శబరిమల కొండపై భక్తులు మకరజ్యోతిని దర్శించుకోనున్నారు. ఈ ప్రత్యేక ఘట్టానికి దేశవ్యాప్తంగా నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా భక్తులు హాజరవుతారు. మకరజ్యోతి దర్శనం అయ్యప్ప స్వామి భక్తులందరికీ ఆధ్యాత్మిక అనుభవాన్ని అందిస్తుంది. ఇక జనవరి 20న పడిపూజతో శబరిమల యాత్ర ముగియనుంది. ఈ పూజతో కలిసి అయ్యప్ప స్వామి భక్తులు తాము తీసుకున్న దీక్షను ముగించుకుంటారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ పూజతో యాత్రకు పూర్తి స్థాయి ముగింపు కలుగుతుంది.




## ఇండియన్ రైల్వేస్ నుంచి సూపర్ యాప్

ప్రజా గొంతుక డెస్క్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద రైల్వే వ్యవస్థ మనది. ప్రతిరోజు కొన్ని కోట్ల మంది ప్యాసింజర్లు రైల్వే ప్రయాణం చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రయాణికులకు మెరుగైన ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు మిగతా సర్వీసుల విషయంలో భారతీయ రైల్వే కాంప్రమైజ్ కావట్లేదు.భారత రైల్వే శాఖ త్వరలో లాంచ్ చేయనున్న 'సూపర్ యాప్'లో అన్నిరకాల సేవలు అందుతాయని రైల్వే అధికారి ఒకరు 'ఈటీనౌ'తో తెలిపారు. ఈ సరికొత్త యాప్ టికెట్ బుకింగ్ అనుభవాన్ని పూర్తిగా మార్చేస్తుందని, మొబైల్ ఫోన్‌లో కూడా స్పేస్ సేవ్ చేస్తుందని వెల్లడించారు. దీంతో కస్టమర్లకు తక్కువ డేటా ఖర్చవుతుంది. వచ్చే ఏడాదిలోనే ఈ సూపర్ యాప్‌ను ఆండ్రాయిడ్, ఐఓఎస్ వెర్షన్స్‌లో రిలీజ్ చేయనున్నారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే 2024-25 వార్షిక ఏడాది ముగియకముందే రైల్వే 'సూపర్ యాప్' అందుబాటులోకి వస్తుందని సంబంధిత అధికారి చెప్పారు.సెంటర్ ఆఫ్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ సంస్థ ఈ సూపర్ యాప్‌ను డెవలప్ చేస్తోంది. ఒక్కసారి మొబైల్‌లో ఈ యాప్ డౌన్‌లోడ్ చేసుకుంటే కొన్ని యాప్‌లను వాడాల్సిన పనిలేదు. ఐఆర్‌సీటీసీ రైల్ కనెక్ట్ యాప్, ఇండియన్ రైల్వేస్ పీఎన్ఆర్ యాప్, రైల్ సారథి, నేషనల్ ట్రైన్ ఎంక్వైరీ సిస్టమ్, రైత్ మదద్, యుటీఎస్, ఫుడ్ ఆన్ ట్రాక్ వంటి అప్లికేషన్లు ప్రస్తుతం వాడుకలో ఉన్నాయి.

## వరంగల్ జిల్లా,తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

వరంగల్ తూర్పు నియోజకవర్గం 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,కొండా దంపతుల వీరాభిమాని కలకోట్ల యాకూబ్‌లి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



వరంగల్ జిల్లాలో ఈనెల 28న నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కలకొట్ల యాకూబ్ పిలుపునిచ్చారు.వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గమైన 41వ డివిజన్ లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాల వారిగా,డివిజన్ల,మండల,గ్రామాల వారిగా జిల్లా అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు,మండల అధ్యక్షులు,గ్రామ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ప్రతి జిల్లాలో,మండలంలో,ప్రతి గ్రామంలో జెండా ఎగురవేయాలని,పండుగ వాతావరణంల జరుపుకోవాలని కోరారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి.!

ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ కు నివాళులు.

ప్రజా గొంతుక / కేశంపేట అర్బన్:



ప్రముఖ ఆర్థికవేత్త మరియు మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చేసిన సేవలు మరువలేనివని మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు రావుల పెంటయ్య ముదిరాజ్ అన్నారు. శుక్రవారం, డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి ఆకస్మిక మరణం పట్ల ఆయనతో పాటు మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు జూలపల్లి అనసూయమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా, రావుల పెంటయ్య మాట్లాడుతూ, డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. ఆర్థిక సంస్కరణలకు బాటలు వేసిన వీరుడు ఆయన అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోడూరి శ్రీశైలం, గ్యారి సురేష్, మరియు ఇతరులు పాల్గొన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి సేవలు ఎప్పటికీ దేశ ప్రజల మదిలో నిలిచిపోతాయి అని వీరందరూ భావించారు.



## మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి

వలిగొండ డిసెంబర్ 27 ప్రజా గొంతుక ప్రతినిధి

ప్రముఖ ఆర్థికవేత్త మరియు మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చేసిన సేవలు మరువలేనివని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు శుక్రవారం డాక్టర్ మన్మోహన్ ఆకస్మిక మరణం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుని కోల్పోయింది అన్నారు ఆర్థిక సంస్కరణలకు బాటలు వేసిన వీరుడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య మాజీ సర్పంచ్ ఉపేందర్ బోస్.సహదేవ్ గుండు దానయ్య. కాసుల వెంకన్న బత్తిని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి.

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాదాకరమని ఈ సందర్భంగా కార్మిక నాయకులు చింతల నాగరాజు నివాసంలో తన కార్యాలయంలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ గారు ప్రధానమంత్రి ఉన్న పది సంవత్సరాల కాలంలో ఆధార్ కార్డు అలాగే ఉపాధి హామీ పథకం మన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులోనూ ముఖ్యపాత్ర పోషించారని అలాగే ఆర్బిఐ గవర్నర్ గా పనిచేసిన సమయంలో ఆయన చేసిన సంస్కరణల భారత దశం ఎంతో ముందుకు వెళ్లిందని గుర్తు చేశారు. సమాచార హక్కు చట్టం అలాగే అమెరికాతో అనువు ఒప్పందం విద్య హక్కు చట్టం ఆహార భద్రత చట్టం ఇలాంటి మంచి మంచి పనులు మన్మోహన్ సింగ్ హయాంలో పునరుద్ధరించబడడ్డా యని అన్నారు. ఇలాంటి వ్యక్తిని కోల్పోవడం మన దేశానికే తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ దేవేందర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వేలేరు మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధి



ఈ రోజు వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సద్దాం హుస్సేన్ పుట్టినరోజు సందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి,పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి దంపతులు, హన్మకొండ జిల్లా గ్రంధాలయ చైర్మెన్ అజీజ్ ఖాన్, మాజీ జడ్పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు,వేలేరు మండల ఇంచార్జి మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కూరపాటి రమేష్ కలిసి వారి ఆశీర్వాదాలు తీసుకొవడం జరిగింది కేక్ కట్ చేసి స్వీట్ తినిపించి శాలువాతో సత్కరించి సద్దాంహుస్సేన్ కు శుభాకాంక్షలు తెలుపారు కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి,కాంటెస్టెడ్ కార్పొరేటర్ సందేల విజయ్,మాజీ వార్డు మెంబర్ బైరి అనిల్, ప్రధాన కార్యదర్శి జెట్టి అరవింద్,కూరపాటి శ్రీకాంత్, అయోధ్యపురం శ్రీనువాస్, భాస్కర్,ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు

ప్రజాగొంతుక పాపన్నపేట:

ఆర్థిక సంస్కరణల పితామహుడు,భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి హస్తం శ్రేణులు శుక్రవారం పాపన్నపేటలో ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప,మెదక్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భరత్ గౌడ్ విలేకరులతో మాట్లాడారు. ఆర్ బిఐ గవర్నర్,ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా,పీవీ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రి,2004 నుండి 2014 వరకు ప్రధానమంత్రిగా దేశానికి ఆయన చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. ఇందులో భాగంగా నాయకులు గోవింద్ నాయక్,శ్రీనివాస్,నిటలాక్షప్ప,ఖలీమ్,గౌస్,నరేందర్ గౌడ్,విట్టల్,రమేష్ గౌడ్,లక్ష్మణ్,నాగరాజు,బాబర్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ మహాసభలు విజయవంతం చేయండి.. మధుసూదన్.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్ )6వ రాష్ట్ర విద్య వైజ్ఞానిక మహాసభలు నల్లగొండలోని లక్ష్మీ గార్డెన్స్ లో ఈనెల 28, 29, 30 తేదీలలో జరుగుతున్నట్లు మండల అధ్యక్షులు కోదాటి మధుసూదన్ తెలిపారు. ఈ సందర్భంగా గుర్రంపోడు మండల విద్యాధికారి నోముల యాదగిరి ని, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి ని, సంధ్యారాణి ని, యాదగిరి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. మండలంలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభలను విజయవంతం చేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సభ్యులు బి. పాండరయ్య, ఉపాధ్యక్షులు ఏ.యాదగిరి , ప్రధాన కార్యదర్శి భూతం సైదులు, కోశాధికారి మహేశ్వరం సురేష్, విజయేందర్ పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మిక సమస్యలు పరిష్కరించాలి

ప్రజా గొంతుకు న్యూస్ గుర్రంపోడు



పంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు మండల గౌరవ అధ్యక్షుడు వనమాల కామేశ్వర్ అధ్యక్షుడు పగిడిమర్రి సర్వయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు టోకెన్ సమ్మె నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కనీస వేతనం 26000 ఇవ్వాలని ప్రతి కార్మికునికి ప్రమాద బీమా ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో నీలా ఆంజనేయులు ఎల్లమ్మ యాదమ్మ యాదయ్య కొండయ్య శంకర్ తదితరులు పాల్గొన్నారు

## అపర చాణిక్యుడు , మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘనమైన నివాళులర్పించిన 13వ కార్పొరేటర్ అనిత యాదగిరి

ప్రజా గొంతుక/బోడుప్పల్27 డిసెంబర్ 2024.



ఆర్థిక సంస్కరణ పితామహుడు, భారత మాజీ ప్రధానమంత్రి చిత్రపటానికి హస్తం శ్రేణులు శుక్రవారం బోడుప్పల్ అన్నపూర్ణ కాలనీ ఆఫీసు లో ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా 13 కౌన్సిలర్ దానగళ్ళ అనిత యాదగిరి మాట్లాడుతూ భారత అపర చాణిక్యుడు, ఆర్బిఐ గవర్నరుగా, పివి ప్రధానమంత్రి కేబినెట్లో ఆర్థిక మంత్రిగా, భారత ప్రధానిగా (2004-2014) భారతదేశానికి సేవలు అందించారు. అలాంటి గొప్ప వ్యక్తి కోల్పోవడం నిజంగా మన దేశానికి తీరని లోటు. తను మాటలు మనిషిని కాదని చేతలతోటే తన పని నిరూపించే వ్యక్తి ,గొప్ప సంస్కర్త. అన్నారు కాంగ్రెస్ సీనియర్ లీడర్ గోపురాములు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ లాంటి గొప్ప మేధావిని కోల్పోవడం చాలా బాధాకరం అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో దేవేందర్ నగర్ పేస్టు కోశాధికారి మల్లె పాక శంకర్. గౌతమ్ నగర్ అధ్యక్షులు భూపతి సారయ్య , కార్యదర్శి ముత్యాలు, సలహాదారు గఫూర్ ఇంకా రాజీనగర్ సభ్యులు వేణు ,కిషోర్ ,విజయ్ తదితర కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## చిత్రంతోఘననివాళి అర్పించిన రామకోటి రామరాజు



ఒక గొప్ప వ్యక్తిని ఈ దేశం కోల్పోయింది.

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం బాధాకరమణి అయన చిత్రాన్ని అవాలతో అద్భుతంగా చిత్రించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాప, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక గొప్ప వ్యక్తిని ఈ దేశం కోల్పోయింది. తనదైన ప్రతభ, జ్ఞానంతో భారత దేశానికి ప్రధానిగా అపూర్వ సేవలందించిన మహనీయుడన్నాడు. తెలంగాణ ప్రజల ఎన్నో దశబ్దాల ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ను నెరవేర్చింది మన్మోహనే అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఈ చిత్రాన్ని చిత్రించి ప్రార్థిస్తున్నామ్మన్నారు.

## మాజీ ప్రధానిమన్మోహన్ సింగ్ కు ఘన నివాళి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,డిసెంబర్ 27:



మెదక్ జిల్లా.శివంపేట మండలంలోని మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారి కి ఘన నివాళి మరణ వార్త తెలిసి దిక్బ్రంతి కి లోనై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం ప్రకటించడం జరిగింది మౌనం పాటించడం జరిగింది వారి ఆత్మ శాంతి చేకూరాలని మౌన మౌనం పాటించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్ ,కందికొండ అశోక్,ఉషాగౌని శంకర్ గౌడ్, గణేష్ గౌడ్,ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ సూర్యం చవాన్, బద్దు నాయక్ ,వెంకటేష్,నర్సింలు, కిషన్,పండరి,హమీద్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం



ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి క్రిష్ణ యాదవ్

దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్తలు బొంపల్లి గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త ఎంకేపల్లి హనుమంతు యాదవ్. నాన్న చిన్నయ్య.అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న బొంపల్లి బిజెపి కార్యకర్తలు వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం సహాయం10.000/లు రూపాయలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో బొంపల్లి బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి శ్రద్ధాంజలి ఘటించిన నాయిని

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



భారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న మృతి చెందడం జరిగింది.అయన మృతికి సంతాపంగా ఈ రోజు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రెండు నిమషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ....డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు.వారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు.ఒక ఆర్థిక వేత్తగా,ఒక అధ్యాపడిగా,రిజర్వు బ్యాంకు గవర్నర్ గా,రాజ్యసభ సభ్యుడిగా,ప్రతిపక్ష నాయకుడిగా,ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు.యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా వారు దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఎన్నో అద్భుతమైన పథకాలను ప్రవేశపెట్టిన ఘనత మన్మోహన్ సింగ్ దక్కిందన్నారు.2005లో,మన్మోహన్ సింగ్ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని ఆమోదించింది,తీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (న్రేగా),ను రూపొందించింది.తర్వాత ఎంజైరేగా గా పేరు మార్చబడింది,ఇది గ్రామీణ కుటుంబాలకు 100 రోజుల వేతన ఉపాధి హామీనిచ్చింది.డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పూడ్చలేనిదని అన్నారు.మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమలో మాజీ ఏం.ఎల్.సి. పుల్లా పద్మావతి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు వరద రాజేశ్వర్ రావు,పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు,కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్,మాజీ కార్పో రేటర్ ఏ.నాగరాజు.బుద్ధా జగన్,నాయకులు కూర వెంకట్,నాయిని లక్ష్మా రెడ్డి,మొహమ్మద్ అంకుష్,చక్రాల రఘు,డాక్టర్ పులి అనిల్ కుమార్ యాదవ్,కట్టా రఘుపాల్ రెడ్డి మొహమ్మద్ జాఫర్,గుంటి స్వప్న,మొహమ్మద్ అజ్గర్,పాలడుగుల ఆంజనేయులు,టి.మనోహర్,బి.శ్రీధర్ యాదవ్,క్రాంతి భరత్,షేక్ అహ్మద్,దండ్రె రమేష్,ఏదులాపురం లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో 60 ప్రకారం పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

గ్రామపంచాయతీ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి జీవో 51 సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు డిమాండ్ ప్రజాగొంతుక డిసెంబర్ 27 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి మండలంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు.ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట 27, 28 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగు గ్రామ పంచాయితీ కార్మికుల టోకెన్ సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గ్రామపంచాయతీ కార్మికులు గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు విష జ్వరాల విష రోగాల బారిన పడకుండా అనేక సేవలు అందిస్తున్నారు.గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తుందని వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించలని డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని వర్తింపచేయాలని డిమాండ్ చేశారు.కార్మికులందరికీ 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.గత 6,7 నెలలుగా పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల జీతాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కార్మికులందరికీ కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు,గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచే వరకు రాబోయే రోజుల్లో కార్మికులు విధులు బహిష్కరించి నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.కార్మికులు ఐక్య పోరాటాలతోనే హక్కులు సాధించుకోగలుగుతామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మాచారి,ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎస్ కే జబ్బార్,సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు,తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల కార్యదర్శి గంటా శ్రీనివాసరావు,జేఏసీ నాయకులు వరకా రుక్మధరావు,గుద్దలు మహేష్,బైటి అశోక్,రామకృష్ణ,గుగులోతు శంకర్,బోమ్మగాని శంకర్,కుంజా రాజు,కొల్లూరి వీరస్వామి,రమేష్,వగ్గేల దారయ్య,పోక్కిలి నరేష్,వెలకం రాఘవులు,మేకల రమేష్, సత్యనారాయణ,పోట్టి,చాప వెంకటేష్,కారం రాజ్ కుమార్,ముత్తమ్మ,కన్నమ్మ, కారుమంచి ముత్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 27 :



తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా శివ్వంపేట మండల కేంద్రంలో 27,28 టోకెన్ సమ్మె సందర్భంగా హాజరైన సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ శుక్రవారం టోకెన్ సమ్మె సందర్భంగా గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు దాదాపు 5,6 నెలల వరకు పెండింగ్ వేతనాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వానికి అనేకమార్లు విన్నవించిన వేతనాలు చెల్లింపులు జరపలేదని కుటుంబ పోషణ భారం అవుతుందని తెలిపారు మల్టీపర్పస్ వర్కర్ విధానాల వలన జిల్లాలో పదులకు పైబడి కార్మికులు ట్రాక్టర్ నడుపుతూ కరెంటు సరఫరా లో పనులు చేస్తూ చనిపోయారని వారి కుటుంబాలు వీధిన పడ్డాయని ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా నోచుకోని పరిస్థితి ఉందని పంచాయతీ కమిషనర్ మరియు ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు పంచాయతీరాజ్ శాఖ మాత్యులు దనసరి అనసూయ సీతక్క గారికి పలుమార్లు విన్నవించినప్పటికీ పెడచెవిన పెట్టారు తప్ప ఇప్పటికీ వేతనాలు చెల్లింపులు లేవని మాది ప్రజా పాలన ప్రభుత్వమని ప్రజలకు అనేక విధాలుగా సేవ చేస్తున్న కరోనా డెంగ్యూ మలేరియా పారిశుద్ధ్యం కరెంట్ సరఫరా అనేక విభాగాల్లో అత్యవసర పనులు చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు ఎక్కువ శాతం దళిత గిరిజనులైనప్పటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి న్యాయం చేయడం లేదని వేతనాలు లేక కుటుంబాలు వీధిన పడ్డాయని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడిన పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని వేతనాలకు ప్రభుత్వమే గ్రాంట్ ద్వారా నిధులు వెచ్చించాలని జీవో నెంబర్ 51 సవరించాలని మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని పర్మినెంట్ చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యం 10 లక్షలు అమలు చేయాలని కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలని కోరుతూ ఈరోజు విధులను బహిష్కరిస్తూ టోకెన్ సమ్మె నిర్వహించడం జరిగినది తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని లేనియెడల నూతన సంవత్సరం 2025లో మొదటి వారంలోనే నిరవధిక సమ్మెకు వెళ్తామని తక్షణమే సమస్యలు పరిష్కరించాలని కోరారు కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకటేష్, కార్యదర్శి శంకర్,బాలకృష్ణ, వసంత, పద్మ,స్వామి,కృష్ణ, హరీ తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

– మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్ – ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు
– ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది)





మాజీ భారత ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతి ఈ దేశానికి తీరని లోటు అని మెదక్ మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం రాత్రి అనారోగ్యంతో మన్మోహన్ సింగ్ మరణించడం బాధాకరం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్గా , ఫైనాన్స్ సెక్రటరీ, %=దీ×% గవర్నర్ , డిప్యూటీ చైర్మన్ ప్లానింగ్ కమీషన్, ఆర్థిక మంత్రి మరియు భారత ప్రధాన మంత్రిగా దేశానికి సేవ చేసారని ఆయన అన్నారు. మృదుస్వభావి, హుందాగా, ఎల్లప్పుడూ గౌరవప్రదంగా ఉండే మహోన్నత వ్యక్తిత్వం ఆయనది అని అన్నారు. 1991, 1992 లలో ఆర్థిక సంస్కరణలు చేసి భారత ఆర్థిక వ్యవస్థను సరైన గాడిలోకి నడిపించిన వ్యక్తి అని సంబోధించారు. గ్రామీణ ఉపాధి హామీ హక్కు చట్టం సమాచార హక్కు చట్టం,విద్యహక్కు చట్టం , ఆహార భద్రత మరియు భూసేకరణకు సంబంధించిన విప్లవాత్మక చట్టాలను చేసిన ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అని ఆయన అన్నారు. అనంతరం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మొల్సాబ్, కౌన్సిలర్ లు లక్ష్మినారాయణ, రాగి అశోక్, దాయర రవి, పరుశురాం గౌడ్, సలీం, బూపతి యాదవ్, బానీ, సాదిక్, మహేశ్, ఉమర్, భరత్ గౌడ్, దేవులా, గూడూరి క్రిష్ణ, అమీర్, గూడూరి శంకర్, మహేందర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళ్లు అర్పించిన కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక




కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే నివాసం వద్ద మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన కూన శ్రీశైలం గౌడ్ ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... 1982 నుండి 1985 వరకు ఆర్ బి ఐ గవర్నర్, 1991 నుండి 1996 వరకు భారతదేశ ఆర్థిక మంత్రిగా 2004 నుండి 2014 దేశ ప్రధానిగా పనిచేసి భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ప్రత్యేక సంస్కరణలు రూపొందించారు.పేద ప్రజల మనుగడ కోసం ఉపాధి హామీ పథకం, ఆహార భద్రత పథకాలు ప్రవేశపెట్టి విదేశీ వ్యాపార వర్తక పెట్టుబడులను ఆకర్షించారన్నారు.భారతదేశ చరిత్రలోనే మొదటిసారిగా రుణమాఫీ పరిచయం చేసిన మహోన్నతుడు మన్మోహన్ సింగ్ అని 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూడు కోట్ల మంది రైతులకు 72,000 కోట్ల రుణమాఫీ ఆయన హయాంలో జరిగిందన్నారు..ఉమ్మడి తెలుగు రాష్ట్రాల చిరకాల కోరిక రాష్ట్ర విభజన అనుకూల,అననుకూల పరిస్థితులను ఆలోచించి రాష్ట్ర విభజనకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు అని తెలిపారు.. ఈ సంతాప కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ కౌన్సిలర్ ఆరిఫ్ కంటెస్టెంట్ కార్పొరేటర్స్ బండి శ్రీనివాస్ గౌడ్, బాలప్ప, ఇలయ్యగౌడ్, శ్రీనివాస్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, బలరాం, చౌడ శ్రీనివాస్, కూన రాఘవేందర్ గౌడ్, నాగిళ్ల శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి మాజీ సర్పంచ్, ఏమో సాగర్, గౌరీశెట్టి శివ, కృష్ణ యాదవ్, సుశాంత్, మధు, అరుణ్ గౌడ్, కే శంకర్, విజయ్ గుప్తా, తోకల శ్రీను, సంతోష్, వీరబాబు, బిల్లా, గుమస్తా మధుసూదన్, అరుణ్ కుమార్, రామకృష్ణారెడ్డి, భాగ్యలక్ష్మి మరియు మైనార్టీ నాయకులు ఖాజా భాయ్, చాంద్ పాషా, షాకీర్, మక్బుల్ బాయ్, లాల్ మహమ్మద్, చోటు, తోఫిక్, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు..

# మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటన్నారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో డా. మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి తన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామని. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధాని ఆయన సేవలను గుర్తుకు చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదని పేర్కొన్నారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలని సూచించారు. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, డా.ఆవిజే జేమ్స్,129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సిద్దనోల సంజీవ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, గణేష్, బయ్యని శివ, శ్రీధర్ రెడ్డి, పండరి రావు, ఎండీ లాయక్, సంతోష్ ముదిరాజ్, కొలన్ జీవన్ రెడ్డి, ప్రసాద్, నాగి రెడ్డి, హరి, నాగరాజు, ఉస్మాన్, పిల్లి ఆంజనేయులు, రంగయ్య, షఫీ, భాస్కర్ రెడ్డి, కరణ్, తులసి, అరుణ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన వనపర్తి

ప్రజా గొంతుక ప్రతినిధి:- మక్తల్:-28/12/2024



కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) ఢిల్లీలోని ఎయిమ్స్ లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు.యూపీఏ హయాంలో పదేళ్ల పాటు మన్మోహన్ సింగ్ గారు ప్రధానిగా తన సేవలు అందించారాని కొనియాడారు.గౌరవప్రదమైన నడవడిక, ప్రజాసేవ పట్ల నిబద్ధత, అపారమైన జ్ఞానం మరియు వినయం..ఇది డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి జీవిత చరిత్ర. వారు ఆర్థిక సంస్కరణలు, రాజకీయ స్థిరత్వం మరియు ప్రతి భారతీయుడి జీవితాన్ని ఉద్ధరించడానికి అంకితభావం యొక్క దేశ వారసత్వ మార్గాన్ని చూపారు.సాంఘిక సంక్షేమంపై దృష్టి సారించి, ప్రపంచ పటంలో భారతదేశ స్థానాన్ని పటిష్టం చేయడంతో ఆర్థిక శ్రేయస్సు కోసం ఆయన మొదట టెక్నోక్రాట్‌గా మరియు ఆ తర్వాత భారత ప్రధానిగా ఆయన పదవీకాలం గుర్తుండిపోతుంది.నిశ్శబ్దమైన కానీ సమర్థవంతమైన నాయకత్వానికి పేరుగాంచిన అతను దేశ సంక్షేమం కోసం బలమైన నిబద్ధతతో కఠినమైన నిర్ణయాలు తీసుకున్న సూత్రప్రాయ వ్యక్తి.నాయకుడిగా, డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి నిర్ణయాలు భారతీయ సమాజంలోని ప్రతి అంశంపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. రాజకీయ మిత్రులు, ప్రత్యర్థులు మరియు ప్రపంచ నాయకుల నుండి అతను సంపాదించిన విశ్వాసం మరియు గౌరవం అతని లోతైన ప్రభావానికి నిదర్శనం.రాజనీతిజ్ఞుడు, పండితుడు, నాయకుడు, దూరదృష్టి గలవాడు - భారతదేశం గర్వించదగ్గ కుమారులలో ఒకరు... మీ మరణం చాలా బాధాకరమని ఏ ఐ వై ఎఫ్ కార్యదర్శి ఎండి కుతుబ్ ప్రకటన విడుదల చేశారు.

# నెక్కొండ గ్రామ పంచాయతీ మున్సిపాలిటీ చేసి తీరుతాం

### ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం మాజీ ఎమ్మెల్యే చెప్పేవీ అవగాహన లేని మాటలు నమ్మే పరిస్థితి నెక్కొండ ప్రజలు లేరు మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరి ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీని వంద శాతం మున్సిపాలిటీగా చేసి తీరుతామన్నారు గతంలో ఎమ్మెల్యేగా పని చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డికి నెక్కొండ మునిసిపాలిటీ ఏర్పాటు చేయడానికి గల ప్రొసీజర్ ఏంటో కూడా తెలియకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు గ్రామీణ ఉపాధి హామీ పథకం ఈ పథకం కేవలం గ్రామీణ ప్రాంతాల వరకు మాత్రమే పరిమితం అనే విషయము తెలిసి కూడా ప్రజలను తప్పుదోవ పట్టించే మాటలు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు ఎన్నికల ముందు దొంగ జీవోలు తెచ్చి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకుందామని చూసిన మీకు ప్రజలు తగిన బుద్ధి చెప్పినప్పటికీ మీ ప్రవర్తనలో మార్పు రాలేదన్నారు దళిత బంధు పేరుతో కుట్టు మిషన్ల పేరుతో ఓటుకు 1500 రూపాయలు ఇచ్చి ఓటర్లను ప్రలోభ పెట్టాలని చూసిన మీకు మీ పరిపాలనపై ప్రజలకి ఎటువంటి విశ్వాసం లేకనే ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి పట్టం కట్టడం జరిగిందనే విషయం మర్చిపోవద్దన్నారు సమీక్షల పేరుతో అధికారులతో ఫోటోలకు మాత్రమే పరిమితమైన మీ పరిపాలనకు అభివృద్ధే లక్ష్యంగా పని చేసే మా పరిపాలనకు చాలా తేడా ఉందన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి కేవలం సంవత్సర కాలంలోనే ఏల్గురు రంగంపేట నుండి చంద్రుగొండ క్రాస్ రోడ్ వరకు డబుల్ రోడ్డు పనులను 10 కోట్ల రూపాయలతో ప్రారంభమైన రోడ్డు పనులు కనిపించడం లేదా అన్నారు నెక్కొండ నుండి సాయిరెడ్డి పల్లి వరకు 7 మీటర్ల రోడ్డు నాలుగున్నర కోట్ల రూపాయలతో టెండర్ కూడా పూర్తయిన విషయం తెలుసుకోవాలన్నారు చిన్న కార్పోల్ నుండి పెద్దకోరుపోలు మధ్యలో గల వట్టేవాగు పై బ్రిడ్జి నిర్మాణానికి కూడా టెండర్లు పూర్తయిన విషయం కూడా తెలుసుకోవాలన్నారు నెక్కొండ నుండి చింత నెక్కొండ క్రాస్ రోడ్ వరకు నాలుగు లైన్ల రోడ్డు అదే విధంగా నెక్కొండ నుండి అమీన్పేట వరకు నాలుగు లైన్ల రోడ్లతో డివైడర్ సెంట్రల్ లైటింగ్ తో పనులకు సంబంధించి ప్రపోజల్ కూడా పంపడం జరిగిందని త్వరలో పనులు కూడా ప్రారంభమవుతాయని అన్నారు నెక్కొండ నుండి ఇంటికన్నే వరకు డబుల్ రోడ్డు పనులు కు సంబంధించి త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తిచేసి పనులను ప్రారంభిస్తామన్నారు నెక్కొండ మండలానికి దాదాపు కోట్ల రూపాయల నిధులతో అంతర్గత రోడ్డు పనులను నిర్వహించామని తెలిపారు ప్రజలు కాంగ్రెస్ పార్టీ పై నమ్మకంతో ఇచ్చిన ఐదు సంవత్సరాల కాలంలో గొప్పగా చెప్పుకునే విధంగా అభివృద్ధి చేసి తీరుతామన్నారు ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, కొల్లి వెంకట సుబ్బారెడ్డి, ఎండి అన్వర్, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మరబోయిన రమేష్, ఈదునూరి సాయికృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, గడ్డం ఆనందం, కక్కర్ల ఐలయ్య ,ఈదునూరి ప్రభాకర్, కక్కెర్ల నాగయ్య, బత్తుల సుబ్బారెడ్డి ,మువ్వ వెంకటేశ్వర్లు, వనం ఏకాంతం, గట్ల వరుణ్, సంగని వెంకన్న, బర్దే సంతోష్, రామారావు, ముద్రబోయిన శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఘనమైన నివాళి



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవ మరువలేం మండల కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మన్మోహన్ సింగ్ అకాల మరణం సందర్భంగా ఏర్పాటుచేసిన మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన గొప్ప వ్యక్తిగా నిలిచిన మన్మోహన్ సింగ్ 1991లో తొలిసారిగా రాజ్యసభ సభ్యుడిగా పార్లమెంట్లో అడుగు పెట్టి పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పనిచేసి1990వ దశకంలో ఆయన తీసుకొచ్చిన సంస్కరణలు చిరస్మరణీయం అన్నారు 2004 నుండి 2014 వరకు పది సంవత్సరాల కాలం పాటు భారతదేశానికి ప్రధానిగా పనిచేసిన మన్మోహన్ సింగ్ మరణం ఈ దేశానికి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయి కృష్ణ, కొల్లి వెంకట సుబ్బారెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్ రావు, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి ,బొమ్మరే బోయిన రమేష్, ఎండి ఖలీల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, బత్తుల సుబ్బారెడ్డి, మొవ్వ వెంకటేశ్వర్లు, ఎండి అన్వర్, కక్కర్ల ఐలయ్య, గడ్డం ఆనందం, కక్కెర్ల నాగయ్య, వనం ఏకాంతం, ఎండి ఆఫీస్, బానోతు శ్రీకాంత్, ఎండి పాషా, రామారపు రాము, ముద్రబోయిన శ్రీకాంత్, సంఘని వెంకన్న, రాజశేఖర్, వద్దే సంతోష్, గట్ల వరుణ్, తదితరులు పాల్గొన్నారు

## మన్మోహన్ సింగ్ మృతి బాధాకరం



వలిగొండ డిసెంబర్ 27 ప్రజా గొంతుక ప్రతినిధి

మాజీ ప్రధానమంత్రి ఆర్థికవేత్త కీర్తిశేషులు మన్మోహన్ సింగ్ మృతి చెందడం బాధాకరమని వలిగొండ మండలంలోని అరూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో బండారు నరసింహారెడ్డి బండి రవికుమార్ ఆవుల స్వామి చిలకమర్రి కనకాచారి పోలేపాక చంద్రయ్య పోలేపాక చిన్నయ్య ఎలగందుల కృష్ణమూర్తి సుంకి ఆనంద్ ఆవుల అంజయ్య ఎర్ర వెంకయ్య పిట్టల సుధాకర్ బత్తిని వెంకటేశం వెలిమినేట్ సంతోష్ మీసాల మత్స్యగిరి. పోలెపాక .నరసింహ కోయగూరి మధు నల్ల రామచంద్రం భోగారం ఎల్లయ్య శంక్షాల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

## మన్మోహన్ సింగ్ మృతి బాధాకరం

ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి భువనగిరి డిసెంబర్ 27 ప్రజా గొంతుక ప్రతినిధి



మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మామిడి వెంక రెడ్డి సంతాప వ్యక్తం చేశారు ఆయన మాట్లాడుతూ లౌకికవాదం ప్రజాస్వామ్యం మరియు భారతదేశము యొక్క భిన్నత్వంలో ఏకత్వం పట్ల బలమైన నిబద్ధత కలిగిన నాయకుడని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఐదు జిల్లా ఉపాధ్యక్షులు కుక్క దువ్వ సోమయ్య పాల్వంచ జగతయ్య తడక మోహన్ సహాయ కార్యదర్శులు బొల్లెపల్లి కుమార్ శ్రీనివాస్ చింతల రాజశేఖర్ రెడ్డి బొడ్డు కిషన్ ఎండి నిహాల్ తదితరులు పాల్గొన్నారు

## తాగుడు మానమని భార్య మందలించి నందుకు పురుగుల మందు తాగి భర్త ఆత్మహత్య

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం భదావత్ వీరన్న 47, లంబాడ వృత్తి వ్యవసాయం గ్రామం ధర్మ తండా బంజరపల్లి గ్రామానికి చెందిన బాదావత్ వీరన్న నిత్యం తాగుడుకు బానిసై కుటుంబాన్ని పట్టించుకోకుండా భార్య పిల్లల వేధిస్తూ గడిపేవాడు ఈ పరిస్థితిని తట్టుకోలేక భార్య రక్మి తాగుడు మానమని పలుసార్లు ప్రాధేయ పడినప్పటికీ తాగుడు మానలేదు ముగ్గురు ఆడపిల్లలు ఒక కుమారుడు పిల్లల చదువులు ఆడపిల్లల పెళ్లిళ్లు కుటుంబాన్ని పోషించడం నావల్ల కావడం లేదు నేనే ఇంత విషయం తీసుకొని చస్తానని భార్య భర్త తో చెప్పింది తాగుడు మానమని ప్రాధేయపడింది ఇది మనసులో పెట్టుకొని రాత్రి తన పొలం దగ్గరకు వెళ్లి పురుగుల మందు తాగి ఇంటికి వచ్చి తన భార్యతో చెప్పగా అతన్ని నర్సంపేట ఆసుపత్రికి తరలించారు అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ తరలించారు అతను చికిత్స పొందుతూ మరణించాడని వైద్యులు తెలిపారు భార్య ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు

## ఆర్థిక వేత్త అస్తమయం దేశానికి తీరని లోటు



డిసిసి ఉపాధ్యక్షుడు వాకిటి భువనగిరి డిసెంబర్ 27 ప్రజా గొంతుక.ప్రతినిధి

భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ గురువారం అనారోగ్యంతో మృతి చెందడంతో దేశం ఒక గొప్ప ఆర్థికవేత్తను గొప్ప నాయకున్ని కోల్పోయిందని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో జన్మించిన ఆయన గొప్ప ఆర్థికవేత్తగా ఎదిగి ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టి రెండు పర్యాయాలు దేశ ప్రధానిగా ప్రజల జీవితాలు మెరుగుపరిచేందుకు విశేష కృషి చేశారన్నారు. దూర దృష్టి కలిగిన గొప్ప రాజా నీతిజ్ఞుని దేశం కోల్పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వాకిటి....



ప్రజా గొంతుక ప్రతినిధి:-
మక్తల్:-27-12-2024

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో శ్రీనిధి సొసైటీ మ్యూచువల్లి ఎయిడెడ్ కో ఆపరేటివ్ త్రిఫ్ట్ %ఊ%క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ వారి నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు గౌరవ శ్రీ డా" వాకిటి శ్రీహరి గారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ నిజమైన వార్త కేంద్ర బిందువుగా ఇట్టి కార్యక్రమంలో సీ ఎప్ ఓ. ఆంజనేయులు ప్రెసిడెంట్ నాగలక్ష్మి. ఇంచార్జ్ పావని గారి ఆధ్వర్యంలో మక్తల్ శ్రీనిధి కో-ఆపరేటీవ్ సొసైటీ బ్రాంచ్లైస్ నాయకులు కార్యకర్తలు మరియు సొసైటీ లిమిటెడ్ సిబ్బంది పాల్గొన్నారు

## గురునాథం చెరువు సుందరీకరణ పనులను పరిశీలించిన పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి, ప్రతినిది, డిసెంబర్ 27 (ప్రజాగొంతుక) :

మియాపూర్ డివిజన్ పరిధిలోని గురునాథం చెరువు సుందరీకరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ కంపెనీ సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టిన చెరువు పునర్జీవనంలో భాగంగా సుందరీకరణ, పునరుద్ధరణ పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి శుక్రవారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురునాథం చెరువుకు శాశ్వత పరిష్కారం దిశగా చెరువును అభివృద్ధి చేపట్టడం జరిగిందని, మురికి కూపంలాంటి చెరువును స్వచ్ఛమైన మంచి నీరు లాంటి చెరువుగా తీర్చిదిద్దాడమే ధ్యేయంగా పని చేసి నిరూపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీ సంస్థ ప్రతినిధులు రామ్ బొట్ట, చైతన్య మరియు తదితరులు పాల్గొన్నారు.



# రౌడీ షీటర్లను ఉక్కుపాదంతో అణిచి వేయాలని

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:




ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తూ,చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడే వ్యక్తులకతో పాటు రౌడీషీటర్లను ఉక్కుపాదంతో అణిచివేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు.నెలవారి సమీక్షాలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ శుక్రవారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.డిసిపిలు,అదనపు డిసిపి,ఎసిపిలు,ఇన్స్పెక్టర్లు,ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్,డివిజినల్,జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు,దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ,చార్జ్షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు,అస్తి నేరాలు,పోక్సో కేసులు,మిస్సింగ్,గంజాయి,రొడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు,కేసుల పరిష్కారం కోసంఏవిధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు.ఈ సమావేశంలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకొవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు,అధికారులకు పోలీస్ కమిషనర్ పలుసూచనలు చేస్తూ పెండిరగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకొవాల్సి వుంటుందని. మిస్సింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని,నిజాయితీగా పనిచేయాలని,సివిల్ పంచాయితీలకు దూరంగా వుండాలని,తప్పుడు కేసు నమోదు చేయవద్దని,పోలీసులు అప్రమత్తంగా లేకుంటే శాంతి భద్రతలు అదుపు తప్పుతుందని.ప్రధానంగా ముందస్తూ సమాచారంతో పాటు,రౌడీ షీటర్ల స్థితిగతులపై ఎప్పటికప్పుడు సమచారం సేకరించాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డిసిపిలు రాజమహేంద్రనాయక్,రవీందర్,ఏఎస్పి మనాన్ భట్,అదనపు డిసిపి రవితో పాటు ఎసిపిలు,ఇన్స్పెక్టర్లు,ఎస్.ఐలు పాల్గోన్నారు.

# శోభాయ మానంగా అయ్యప్ప నగర సంకీర్తన..వైభవంగా అయ్యప్ప పంబారట్టు

ప్రజా గొంతుక/ కేసముద్రం /డిసెంబర్ /27





ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప.. అంటూ అయ్యప్ప నామస్మరణతో కేసముద్రం మార్మోగింది. కేసముద్రం మండల కేంద్రంలో శుక్రవారం అయ్యప్ప మాలదారులు భక్తులతో సందడిగా మారింది. మండల పూజ ముగింపు ఉత్సవాలలో భాగంగా దేవాలయ గర్భగుడి నుండి ఉత్సవ విగ్రహాన్ని ఏకశిలా పదినిమిట్టాంబడి నుండి తీసుకువచ్చి ఊరేగింపు రథంపై ప్రతిష్టించారు. ఈ మేరకు పంబారట్టు జల క్రీడ కేసముద్రం చెరువులో కన్నుల పండుగగా జరిగింది. జల క్రీడలో భాగంగా అయ్యప్ప స్వామికి పసుపుతో కేరళ రాష్ట్రంలోని శబరిమలై సన్నిధానం సమీపంలోని పంబనదిలో ఏ విధంగా జరుగుతుందో అదే రీతిలో కేసముద్రం శ్రీధర్మశాస్త అయ్యప్ప దేవాలయ ప్రధాన ప్రధాన తాంత్రి వర్యులు బ్రహ్మశ్రీ విష్ణు నారాయణ పొట్టి దివ్య హస్తములతో అభిషేకాలు (జలక్రీడ ఉత్సవాలు) వైభవంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఉదయం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వాములు భక్తులు గర్భగుడి నుండి అయ్యప్ప ఉత్సవ విగ్రహాన్ని అలంకరించిన రథం పై స్వామిని ప్రతిష్టించి రథాన్ని నడిపి ఊరేగింపు ప్రారంభించారు. మహిళలు కోలాటం ,మాలాదారులు నృత్యాలతో అయ్యప్ప స్వామి గుడి నుండి కేసముద్రం విలేజ్ చెరువు వద్దకు నగర సంకీర్తన జరిగింది. ఈ మేరకు కేసముద్రం జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అన్నదాన సేవ సొసైటీ అధ్యక్షులు వోలం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి పొలేపల్లి యాకుబ్ రెడ్డి ,కోశాధికారి బోగోజు నాగేశ్వరా చారి, సీనియర్ గురు స్వాములు, గురు స్వాములు, అయ్యప్ప మాలదారులు, మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చరిత్రలో మన్మోహన్ సింగ్ స్థానం గొప్పది టీజేఏ జిల్లా కమిటీ తరఫున నివాళులర్పించిన అధ్యక్షుడు షేక్ సైదా

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్ డిసెంబర్ 27







సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీజేఏ)సూర్యపేట జిల్లా కమిటీ కార్యాలయంలో శు క్రవారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణానికి చింతిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం వహించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా టీజేఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ 1932 సెప్టెంబర్ 26న పంజాబ్ రాష్ట్రంలో జన్మించి 1991 అక్టోబర్‌లో తొలిసారిగా రాజ్యసభలో అడుగు పెట్టి 5 సార్లు అసోం నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించి 33 ఏళ్ళ పాటు రాజ్యసభ సభ్యునిగా కొనసాగి 1991నుంచి1996 వరకు పీవీ కేబినెట్‌లోఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక సంస్కరణ రూపశిల్పిగా ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన మహెూన్నత వ్యక్తి 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా పదేళ్ల సేవలందించిన నవ భారత నిర్మాతఆధార్ కార్డుల జారీ, ఉపాధి హామీ పథకం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం చేసిన దార్శనికుడు చరిత్రలో మన్మోహన్ సింగ్ స్థానం గొప్పది మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని దేశం గర్వించదగిన మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కర్త డా.మన్మోహన్ సింగ్ కి తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ (టీజేఏ)సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు అశ్రునివాళులర్పించారు ఈ కార్యక్రమంలో టీజేఏసూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు నవాబ్ జాని, కొల్లోజు నాగేంద్రా చారి బయ్యారపు రవీంద్ర నందిగామ నాగేందర్ కొత్తపల్లి మధుసూదన్ గొట్టే వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దార్శనికత.. భావితరాలకు స్ఫూర్తిదాయకం.

ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఆర్థిక సంస్కరణల సారధికి ఘన నివాళి

ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం



విజ్ఞానం, వినయం కలిగిన అత్యంత విశిష్ట నేత భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ అని.. దేశ ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులను సమూలంగా మార్చివేసిన గొప్ప దార్శనికుడు అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురా%శీ%రెడ్డి అన్నారు. కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, తదితర నేతలతో కలిసి శుక్రవారం మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి.. ఘన నివాళులు అర్పించారు. రెండు నిమిషాలపాటు మౌనం పాటించి సంస్కరణాల పితామహుడికి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. ఆర్థిక మంత్రిగా, ఆపై పదేళ్లపాటు ప్రధానిగా ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి.. దేశాన్ని ద్రవ్యోల్బణ గండం నుంచి గట్టెక్కించారని, దేశ పురోభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. కీలక చట్టాలకు ఆద్యులు 2004లో దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక.. మన్మోహన్ సింగ్ పదేళ్లపాటు ఆర్థిక వ్యవస్థకు దిశా నిర్దేశం చేశారని, సంక్షేమానికీ పెద్దపీట వేశారని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా.. కోట్లాదిమంది పేద ప్రజలకు పని చూపించి.. వారి ఆకలి బాధలు తీర్చారని అన్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత కోసం.. 2005లో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారని గుర్తు చేశారు. విద్యాహక్కు చట్టం, భూసేకరణ చట్టాలతో ప్రజలకు మేలు జరిగేలా చూశారని అన్నారు. మన్మోహన్ సింగ్ ముందుచూపు ఉన్న నేత అని, మచ్చలేని విశిష్ట నేతను కోల్పోవడం ఎంతో బాధాకరమని ఎంపీ ఈ సందర్భంగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో..: మాజీ ఎమ్మెల్సీలు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, మహిళా జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు మిక్కిలినేని నరేంద్ర, కొప్పుల చంద్రశేఖర్, సంతోష్ కుమార్, మంకెన వాసు, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, దీపక్ చౌదరి, దుంపల రవి తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ ఛైర్మన్, టీవీ5 అధినేత బొల్లినేని రాజగోపాల నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన లిమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ రాజ్

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో





రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్‌లో లిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ రాజ్, డాక్టర్ గోవర్ధన్ రెడ్డి, డాక్టర్ విశ్వనాధ్ శుక్రవారం ఉదయం టీటీడీ ఛైర్మన్, టీవీ5 అధినేత బొల్లినేని రాజగోపాల నాయుడును వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా, బొల్లినేని రాజగోపాల నాయుడు టీటీడీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించినందుకు డాక్టర్ రామ్ రాజ్ తన శు భాకాంక్షలు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం అభివృద్ధి కోసం ఆయన అనుభవం ఎంతో ఉపయుక్తమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.లిమ్స్ హాస్పిటల్ తరఫున, డాక్టర్ రామ్ రాజ్ బృందం బొల్లినేని రాజగోపాల నాయుడును శాలువాతో సత్కరించి, భవిష్యత్తులో భక్తి మరియు సేవా కార్యక్రమాల్లో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా టీటీడీ ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల నాయుడు మాట్లాడుతూ, లిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం, తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించడం ప్రశంసనీయం అని తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

# మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా శు క్రవారం ధర్మారం మండల కేంద్రంలో ఈ రోజు రేపు టోకెన్ సమ్మె సందర్భంగా హాజరైన గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్ భారతదేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చనిపోయిన సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయం ముందు వారికి పూలమాలవేసి నివాళులర్పిచ్చి సంతాపం ప్రకటించారు, అనంతరం సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ..మన్మోహన్ సింగ్ ఆర్థికవేత్తగా అనేక సంస్కరణ చేయుటలో గొప్ప మేధావి ఆయన చనిపోవడం చాలా బాధాకరమని అన్నారు.మరియు ఈరోజు టోకెన్ సమ్మె సందర్భంగా గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు దాదాపు 4 నుండి 7 నెలల వరకు పెండింగ్ వేతనాలు ఉన్నాయని అధికారులకు అనేకమార్లు విన్నవించిన వేతనాలు చెల్లింపులు జరపలేదని కుటుంబ పోషణ భారం అవుతుందని తెలిపారు. మల్టీపర్పస్ వర్కర్ విధానాల వలన రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది కార్మికులు ట్రాక్టర్ నడుపుతూ కరెంటు సరఫరా లో పనులు చేస్తూ చనిపోయారని వారి కుటుంబాలు వీధిన పడ్డాయని ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా నోచుకోని పరిస్థితి ఉందని అన్నారు. పంచాయతీ కమిషనర్ మరియు ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు పంచాయతీరాజ్ శాఖ మాత్యులు దనసరి అనసూయ సీతక్క కి పలుమార్లు విన్నవించినప్పటికీ పెడచెవిన పెట్టారు తప్ప ఇప్పటికీ వేతనాలు చెల్లింపులు లేవని మాది ప్రజా పాలన ప్రభుత్వమని ప్రజలకు అనేక విధాలుగా సేవ చేస్తున్న కరోనా డెంగ్యూ మలేరియా పారిశుద్ధ్యం కరెంట్ సరఫరా అనేక విభాగాల్లో అత్యవసర పనులు చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు ఎక్కువ శాతం దళిత గిరిజనులైనప్పటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి న్యాయం చేయడం లేదని వేతనాలు లేక కుటుంబాలు వీధిన పడ్డాయని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడిన పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని వేతనాలకు ప్రభుత్వమే గ్రాంట్ ద్వారా నిధులు వెచ్చించాలని జీవో నెంబర్ 51 సవరించాలని మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని పర్మినెంట్ చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యం 10 లక్షలు అమలు చేయాలని కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలని కోరుతూ విధులను బహిష్కరిస్తూ టోకెన్ సమ్మె నిర్వహించడం జరిగినది అన్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జేఏసీతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని లేనియెడల నూతన సంవత్సరం 2025లో మొదటి వారంలోనే నిరవధిక సమ్మెకు వెళ్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజయ్య,రవి,శ్రీనివాస్,అశోక్,ఎల్తూరి శంకరయ్య,రాజు,మల్లేష్,శంకర్,దుర్గయ్య,డెలి నాయక్,నర్సయ్య,చిన్న లచ్చవ్వ,పెద్ద లచ్చవ్వ,రాజేశ్వరి,పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కు ఘననివాళులు

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 27



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మరణ వార్త తెలిసి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ శాయంపేట మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని సెంటర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈసందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ 1991లో పీవీ నర్సింహారావు ప్రభుత్వం లో ఆర్థిక శాఖ మంత్రి గా ఆర్థిక సంస్కరణలు తెచ్చారు అని,2004 లో ఈ దేశ ప్రధాన మంత్రి గా ఉపాధి హామీ సమాచార చట్టం విద్య హక్కు చట్టం లాంటి అనేక మార్పులు తీసుకువచ్చి ఆర్థిక చాణక్యలతో దేశాన్ని ముందుకు నడిపించిన దిశాలి అని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో పరకాల మార్కెట్ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, సీనియర్ నాయకులు పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి చిందం రవి దుబాసి కృష్ణమూర్తి, రాజేందర్, మార్కండేయ,వలి హైదర్, మారేపల్లి క్రాంతి, కుమారస్వామి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## నూతన ఆర్థిక సంస్కరణల రూపశిల్పి మన్మోహన్ సింగ్.. ...బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి కుమార్ యాదవ్

శేరిలింగంపల్లి, ప్రతినిది, డిసెంబర్ 27 (ప్రజాగొంతుక) :

నూతన ఆర్థిక సంస్కరణల రూపశిల్పి డాక్టర్ మన్మోహన్ సింగ్ అని శేరిలింగంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి రవి కుమార్ యాదవ్ అన్నారు.శుక్రవారం కొండాపూర్ మసీద్ బండ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నాయకుల, కార్యకర్తలతో కలిసి భారతదేశ మాజీ ప్రధాని కీర్తిశేషులు మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు రవికుమార్ యాదవ్ ఘనంగా నివాళులు అర్పించారు.మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు. దేశ ఆర్థిక వ్యవస్థను సంస్కరించడంలో ఆయన కీలక పాత్ర పోషించాలని దేశానికి ఆయన చేసిన సేవ,రాజకీయ జీవితం వినియంతో కూడిన నడవడిక ఎప్పటికీ గుర్తుండిపోతాయని తెలిపారు.పార్టీలకతీతంగా ఎవరెన్ని విమర్శలు చేసిన మౌనంగా తన పనిని తాను చేసుకుంటూ అంతే మౌనంగా తన జీవన ప్రస్థానానికి వీడ్కోలు పలికారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయులు సాగర్,రాజు, రమేష్, కుమార్ యాదవ్,పద్మ,రేణుక, మహేష్, రాజు, ప్రదీప్,మహేష్ ,మధు,మనోజ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు



## బారసాల కార్యక్రమంలో పాల్గొన్న బండారి గంగాధర్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 27 :

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రానికి చెందిన కానిస్టేబుల్ హరిబాబు గౌడ్ దంపతుల కూతురి బారసాల మరియు నామకరణం కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ సంఘ సేవకులు జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత, జిల్లా బీసీ నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బండారి గంగాధర్. చిన్నారిని ఆశీర్వదించి హరిబాబు గౌడ్ దంపతులకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## టీనేటి విందుకు హాజరైన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ సగృహమునకు,
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 27:



మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివంపేట వాస్తవ్యులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ స్వగృహానికి మర్యాద పూర్వహ ఆహ్వానం మేరకు విచ్చేసి తేనేటి విందుకు వచ్చిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంత్ రావు, జిల్లా డీసీసీ ఆంజనేయులు గౌడ్, మహిపాల్ రెడ్డి వచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, శివంపేట మండల్ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్,బసంపల్లి శ్రీనివాస్, రవీందర్ గౌడ్, గణేష్ గౌడ్,జంగం నాగేష్, నర్సాపూర్ గిరిజన నాయకులు సూర్యం చౌహన్ ముఖ్య నాయకులు యువజన సంఘ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్న రు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి నివాళులు అర్పించిన... ఎమ్మెల్యే విజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



భారతదేశం ఆర్థిక సంక్షోభం ఉన్న పరిస్థితుల్లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి దేశ ఆర్థిక వృద్ధిరేటును పరుగులు పెట్టించిన మహోన్నత వ్యక్తి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలుపుతూ ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసంలో ఎమ్మెల్యే మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఆర్థిక శాస్త్రవేత్తగా తన జీవితాన్ని ప్రారంభించిన మన్మోహన్ సింగ్ అంచలంచెలుగా ఎదుగుతూ దేశ ప్రధానిగా రెండు పర్యాయాలు పనిచేసి భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపారని అన్నారు. తెలుగు జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ పివి. నరసింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ ని ఆర్థిక మంత్రిగా నియమించి దేశ ఆర్థిక చరిత్రని మలుపు తిప్పే ఎన్నో సంస్కరణాలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఎకనామిక్స్ ప్రొఫెసర్ గా పనిచేస్తూ అంచలంచలుగా ఎదిగి ఆర్బీఐ గవర్నర్ గా విధులు నిర్వర్తించి ఆ తర్వాత కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, అనంతరం 1998 నుండి 2004 మధ్య రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా నుండి 2004 నుండి 2014 వరకు ప్రధానిగా పనిచేసి దేశానికి చేసిన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. నిరాడంబరుడిగా సౌమ్యరుడిగా దేశ రాజకీయాలో, ప్రజల హృదయాల్లో మన్మోహన్ సింగ్ చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. చంద్రశేఖర్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో దేశంలోని బంగారు సంపదను ఇతర దేశాలకు తాకట్టు పెట్టారని, ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ బాధ్యతలు చేపట్టాక పీవీ నరసింహారావు సారధ్యంలో తిరిగి వాటిని దేశానికి తీసుకువచ్చి భారతదేశాన్ని ఆర్థికంగా పటిష్టపరిచారని విజయరమణ రావు పేర్కొన్నారు. ఆయన మరణం దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని చెప్పారు. మన్మోహన్ సింగ్ కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని ఆ భగవంతున్ని కోరారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ పోత్కపల్లి అళ్ళ సుమన్ రెడ్డి, రెడ్డి రజినీకాంత్ గౌడ్, సాయిరి మహేందర్, అబ్బయ్య గౌడ్ , చిలుక సతీష్, నరసింహా రెడ్డి, సంతోష్ రావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## మాజి ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళిలు ...మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:

భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, భారతదేశ ఆర్థిక చరిత్రను కీలక మలుపు తిప్పి, ఎన్నో సంస్కరణలకు ఆధ్యుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల క్రోవత్తులతో ఘనంగా నివాళులు అర్పించిన పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను అని భారతదేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలకు ఆధ్యులలో మన్మోహన్ సింగ్ ఒకరు అని కొనియాడారు రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా, యూజీసీ చైర్మన్ గా విశిష్ట సేవలందించిన ఆయన ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టారు అని మన్మోహన్ సింగ్ హయాంలో చేపట్టిన సంస్కరణల వల్ల మన ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు తొక్కింది అని ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమైనవి అని మన్మోహన్ సింగ్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము అని అన్నారు స్థానిక నాయకులతో కలిసి కోవతులతో నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగం కోమరయ్య ,గాజుల శివశంకర్, కందుల అశోక్, పల్లపు కొమురయ్య, గాజుల సురేష్, బండారి చెంద్రయ్య, గుడి సాధాకర్ రెడ్డి, కర్క మోహన్ రెడ్డి, గాజుల ఉపేందర్, కర్ర శ్రీనివాస్ రెడ్డి, జంగా శ్రీనివాస్, బొబ్బల తిరుపతి రెడ్డి, మేర శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ను కలిసిన త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




చౌటుప్పల మండల త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు గంగిడి మనోహర్ రెడ్డి ,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో డాక్టర్ కే లక్ష్మణ్,రాజ్యసభ సభ్యులు,మాజీ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ని హైదరాబాదులోని బిజెపి రాష్ట్ర ఆఫీసులో కలిసి త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ని ఒఆర్ఆర్ నుండి 28 కేఎం బదులుగా 40 కిలోమీటర్లకు మార్చాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది, ఈ త్రిపుల్ అర్ అలైన్మెంట్ వలన చౌటుప్పల్, భువనగిరి,గజ్వేల్ మున్సిపాలిటీలు రెండు మూడు భాగాలుగా విడిపోతున్నాయని, హెచ్ఎండిఏ పరిధిలో గల ప్లాట్లు, ఇండ్లు కూడా నష్టపోతున్నామని, గతంలో మా భూములను వివిధ రకాల గవర్నమెంట్ ప్రాజెక్టులకు కోల్పోయామని, ఇప్పుడు మళ్లీ త్రిబుల్ ఆర్ అలైన్మెంట్లో ఉన్న భూమిని కోల్పోతున్నామని, తమ జీవనోపాధిని కోల్పోయి రోడ్డు మీద పడుతున్నామని విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కే లక్ష్మణ్ మాట్లాడుతూ గతంలో ప్రియాంక గాంధీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుంభంపాటి అనిల్ కుమార్ రెడ్డి అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల సందర్భంగా త్రిబుల్ ఆర్ బాధిత రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, దక్షిణ భాగములాగా ఉత్తరభాగం కూడా 40 కిలోమీటర్ల కు మార్చాలని అన్నారు. అలైన్మెంట్ గురించి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలతో మాట్లాడి అలైన్మెంట్ ని మార్చే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భూనిర్వాసితులు ఐక్యవేదిక కన్వీనర్ చింతల దామోదర్ రెడ్డి, నిర్వాసితులు గుజ్జుల సురేందర్ రెడ్డి, రాములు గౌడ్, చింతల ప్రభాకర్ రెడ్డి,బొమ్మిరెడ్డి ఉపేందర్రెడ్డి, ఏసిరెడ్డి దామోదర్ రెడ్డి, జాల నరసింహ యాదవ్,జాల వెంకటేష్ యాదవ్, గుండె బోయిన గాలయ్య యాదవ్, వేణు యాదవ్, పంకర్ల యాదయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లా లో బస్సుల సంఖ్య పెంచాలి, ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి.

ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఋపాలడుగు ప్రభావతి డిమాండ్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నల్లగొండ: డిసెంబర్:27

రాష్ట్ర ప్రభుత్వం నల్గొండ జిల్లా లో బస్సుల సంఖ్య పెంచాలి ప్రతి గ్రామానికి బస్సు నడపాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు నల్గొండ డి యం ఆర్టీసీకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ బస్టాండులో సంతకాల సేకరణ చేస్తూ ప్రభావతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు స్వాగతిస్తున్నాం. అలాగే జిల్లా లోని ప్రతి గ్రామాల్లోకి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ముఖ్యంగా మహిళలు వృద్ధులు చిన్నపిల్లలు గర్భవతిలు స్త్రీలు ఎన్నో అవస్థలు పడుతున్నారని అన్నారూ. ముఖ్యంగా మునుగోడు ప్రాంతాల్లో బస్ ప్రయాణం అసౌకర్యంగా ఉందని మరియు నల్గొండ టు వయా తాటికల్ బస్సు నడపాలని తెలిపారు. నల్లగొండ నియోజకవర్గం లోని అన్ని గ్రామాలకు వెంటనే నూతన బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలెబోయిన వరలక్ష్మి రాష్ట్ర కమిటీ సభ్యులు కొండా అనురాధ, జిట్ట సరోజ ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి ఎస్కే సుల్తానా జిల్లా కమిటీ సభ్యులు కనుకుంట్ల ఉమారాణి జంజీరాల ఉమా తదితరులు పాల్గొన్నారు.






## మాదాపూర్ లో ఘోరరోడ్డుప్రమాదం

శేరిలింగంపల్లి ప్రతినిది డిసెంబర్ 27 (ప్రజాగొంతుక) :

మాదాపూర్ లో రోడ్డు ప్రమాదం జరిగింది. అయ్యప్ప సొసైటీ 100 ఫీట్ రోడ్ లో వేగంగా వెళ్తున్న బుల్లెట్ బైక్ అదుపు తప్పి డివైడర్ ను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు యువకులు మృతి చెందారు. ఘటనా స్థలంలో ఒకరు మృతి చెందగా..ఆస్పత్రికి తీసుకెళ్తూ మరొకరు మృతి చెందారు.స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు తీవ్రగాయాలైన ఒకరిని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందాడు. అయితే బైక్ నడుపుతున్న వ్యక్తి మద్యం మత్తులో ఉన్నట్టు అనుమానిస్తున్నారు పోలీసులు. మృతులు బోరబండకి చెందిన రఘుబాబు , ఆకాన్ష్ గా గుర్తించారు పోలీసులు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దళితుల హక్కుల రాష్ట్ర సమితి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా బండి నరసింహ

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన దళితుల హక్కుల రాష్ట్ర సమితి సమావేశంలో, బండి నరసింహ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా బండి నరసింహ మాట్లాడుతూ,తనను ఈ పదవికి ఎన్నుకున్న పార్టీ పెద్దలకు,డిహెచ్పీఎస్ రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.గతంలో ఏవైఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా విశేష సేవలు అందించిన అనుభవాన్ని ప్రస్తావిస్తూ,ఇప్పుడు దళితుల హక్కుల కోసం మరింత బలంగా పని చేస్తానని స్పష్టం చేశారు.రంగారెడ్డి జిల్లాలో దళితుల బలం, ఐక్యతను నిరూపించేందుకు తమ పోరాటం ఇప్పుడే ప్రారంభమవుతోందని తెలిపారు.ఇకపై దళితుల సమస్యలు పరిష్కరించడంలో, హక్కులు సాధించడంలో సమితి ముందుండి పని చేస్తుందని నమ్మకం వ్యక్తం చేశారు.ఈ ఎన్నికను తమపై నిక్షిప్తమైన బాధ్యతగా భావించి సమితి కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తానని నరసింహ అన్నారు.

# ఆర్ఎంపీలకు తక్షణమే శిక్షణ అందించాలి

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 27



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఎల్లవేళలా వైద్య సేవలను అందిస్తున్న ఆర్ఎంపీలకు తక్షణమే శిక్షణ అందించాలని ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కర్రు సంపత్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్వికేకే ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గ్రామీణ వైద్యులు శక్తికి మించిన వైద్యం చేయకూడదని సూచించారు. కొందరు డాక్టర్ల పేర్లు పెట్టుకుని క్లినిక్ లని బోర్డులను పెట్టుకుని వైద్యం చేస్తున్నారన్నారు. అలాంటివారు బోర్డులను తొలగించి ప్రథమ చికిత్స పేరుతోనే బోర్డులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రథమ చికిత్స మాత్రమే చేయాలన్నారు.ఆర్ఎంపీల క్లినిక్ లపై ఐఎంఏ, నేషనల్ కౌన్సిల్ సభ్యుల పేరుతో దాడులు నిర్వహిస్తూ మా పొట్ట కొట్ట వద్దని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో శిక్షణ అందించి ఆదుకోవాలని కోరారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులను శాలువలతో ఘనంగా సన్మానించారు.జిల్లా ఉపాధ్యక్షులు మియాపురం శివుడు, పైడిపాల వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఆగస్టిన్, కోశాధికారి కడివెండి రమేష్, కరిమిళ్ళ వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు కానుగుల నాగరాజు, కార్యదర్శి అబ్బు జయపాల్ రెడ్డి, సహాయ కార్యదర్శి శీను, సీనియర్ వైద్యులు హింగే భాస్కర్, రమేష్, అక్రమ్, రంగు శ్రీధర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ

ప్రజా గొంతుక /శంషాబాద్



శంషాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి చిత్రపటానికి ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్, నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా:డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆయన దూరదృష్టి గల నాయకుడు, ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు అని కొనియాడారు.ఆయన హయాంలో అమలు చేసిన ఆర్థిక సంస్కరణలు, సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, మరియు ఉపాధి హామీ చట్టం వంటి పథకాలు దేశ అభివృద్ధికి మూలస్తంభాలుగా నిలిచాయని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో ఆయన కీలక పాత్రను ప్రస్తావించారు.కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా గుర్తుండిపోతాయని తెలిపారు.ఆయన కుటుంబ సభ్యులకు, ఆత్మీయులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, ఆయన సేవలు దేశ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు.కార్యక్రమం ముఖ్యాంశాలు:ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బండి శ్రీకాంత్ యాదవ్, తాజ్ బాబా, బొబ్బిలి శేఖర్, నర్సింగ్ రావు, నజీర్ భాయ్, మీట్టు అంజయ్య, సంజీవ్ రెడ్డి, రాజు శ్రీధర్, ఉమన్నా, రాకేష్, జగదీష్ వర్ధన్, కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి ఆలోచనలు, ఆయన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజాప్రయోజనాల పట్ల చూపించిన అంకితభావం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

# భారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం భారత దేశానికి తీరని లోటు

చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్ కుల్కచర్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ ప్రజాగొంతుక,చౌడాపూర్:



శుక్రవారం రోజున చౌడాపూర్ మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాలు అర్పించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్ మాట్లాడుతూ భారతదేశానికి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం చాలా బాధాకరం,దేశానికి తీరనిలోటు అని అన్నారు.ఆర్థిక వేత్తగా,రిజర్వ్ బ్యాంక్ గవర్నర్,ఆర్థికమంత్రిగా దేశంలో ఎన్నో సంస్కరణలకు దిశ నిర్దేశం చేసిన వ్యక్తి మన్మోహన్ సింగ్ అని అన్నారు.డాక్టర్ మన్మోహన్ సింగ్ భారతదేశంలో అత్యంత గౌరవనీయులైన ఒకరు ఆర్థిక శస్త్రవేతగా ప్రస్థానం ప్రారంభించిన ఆయన 1991 లో ఆర్థిక సంస్కరణల ద్వారా దేశ ఆర్థిక వ్యూహాన్ని మారుస్తూ దేశాన్ని గ్లోబల్ మార్కెట్లోకి చేర్చడంలో కీలక పాత్ర పోషించారు.2004 నుంచి 2014 వరకు రెండు సార్లు భారత ప్రధానిగా సేవలు అందించడం జరిగింది అని అన్నారు.మన్మోహన్ సింగ్ గారి రాజకీయ ప్రస్థానం1970 భారత ప్రభుత్వం ఆర్థిక సలహాదారు,1976-80 మధ్యకాలంలో రిజర్వు బ్యాంకు డైరెక్టర్,1982-85 లో రిజర్వు బ్యాంకు గవర్నర్,1991-96 లో కేంద్ర ఆర్థిక మంత్రి గా1998-2004లో రాజ్యసభ ప్రతిపక్ష నేతగా,2004 మే 22 నా భారతదేశ ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.2009 మే 22 నా రెండవ సారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు.1991-2024 వరకు సుదీర్ఘకాలం రాజ్యసభ సభుడిగా బాధ్యతలు స్వీకరించారు.మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చేపట్టిన ప్రతి పదవికి వన్నె తెచ్చిన నాయకుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాము,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్,రమేష్,గ్రామ కమిటీ అధ్యక్షుడు యాదయ్య,బీసీ సెల్ అధ్యక్షులు లింగం,సీనియర్ నాయకులు,నరేందర్ ప్రసాద్,యాదయ్య, రామారావు,రాజు,కృష్ణయ్య,అంజి,వల్య నాయక్,యువజన కాంగ్రెస్ నాయకులు మణికంఠ,నర్షిములు,సంతోష్,నవీన్,రాజు,అంజి మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 90 శాతం ఉన్న బహు జనుల ఆకాంక్షను నెరవేర్చాలి

విద్యా వైద్యం ఉపాధి భూమి ఇండ్లు బీసీ ఎస్సీ ఎస్టీ బహుజనకులాల అందరి ఆకాంక్షను అమలు పరచాలి ఐదు డిమాండ్లను అమలుపరిచే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతతో పని చేయాలిధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు విజయరామరాజు ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




90 శాతం ఉన్న బహుజనుల ఆకాంక్షను నెరవేర్చాలని ఐదు డిమాండ్లతో కూడినటువంటి విద్య వైద్యం ఉపాధి భూమి ఇండ్లు ఆకాంక్షను అమలుపరిచే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేయాలని ధర్మ సమాజ్ పార్టీ సూర్యాపేట జిల్లా నాయకులు విజయరామరాజు అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శుక్రవారం ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు విజయరామరాజు పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష చేయడం జరుగుతుంది ఈ సందర్భంగా విజయరామరాజు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 90/ఉన్న బీసీ ,ఎస్సీ ,ఎస్టీ ,ఈ బీసీ, ప్రజలందరికీ. విద్యా, వైద్యం ఉపాధి, భూమి, ఇల్లు మౌలికవసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను సర్వనాశనం చేస్తూ కార్పొరేట్ విద్యావ్యవస్థకు రెడ్ కార్పొరేట్ ఏర్పాటుచేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఆహ్వానిస్తుందని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యుత్ను అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య విషయంలో. ప్రభుత్వాసుపత్రిలో మందుల కోరత ఏర్పడి అన్ని రకాల జబ్బులకు సంబంధించినటువంటి స్పెషలిస్టు డాక్టర్లు లేక ఎంతో మంది పేద ప్రజల ప్రాణాలు కోల్పోతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతి మండల కేంద్రంలో 1000 కోట్లతో కార్పొరేట్ తరహా హాస్పిటల్స్ నిర్మించాలని ప్రజలందరి ప్రాణాలు కాపాడాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఉపాధి లేక నిరుద్యోగులు అందరూ ఇతర రాష్ట్రాలకు వలస పోయి కడుపునిండా తిండి లేక కుటుంబాన్ని పోషించలేక దుర్భర పరిస్థితిలలో నిరుద్యోగులు ఉన్నారని వారందరికీ వృత్తిని నైపుణ్య శిక్షణ కల్పించి బడ్జెట్లో 25% ఉపాధికి. కేటాయించి వారికి ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు ధర్మ సమాజ్ పార్టీ హుజూర్నగర్ కాంటెస్ట్ అభ్యర్థి ఆవిరేన్ల జ్యోతి , నిరంజన్ యాదవ్ . నాగేంద్ర బాబు, పేరాల శ్రీనివాస్, రమేష్ . చిప్పలపల్లి నాగార్జున అంబేద్కర్ . మల్లెపాక భాస్కర్ . మాధవి లత . పెద్ద శ్రీనివాస్, వీరేష్ . తదితర నాయకులు పాల్గొన్నారు.

# దేశానికి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చేసిన సేవలు వెలకట్టలేనివి

ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్,మాజీ ప్రధాని మృతి పట్ల సంతాపంప్రజా గొంతుక / శంషాబాద్



శంషాబాద్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి చిత్రపటానికి ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్, ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా: డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆయనను దూరదృష్టి గల నాయకుడు, ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు అని ప్రశంసించారు.ఆయన హయాంలో అమలైన ఆర్థిక సంస్కరణలు, సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, ఉపాధి హామీ చట్టం వంటి పథకాలు దేశ అభివృద్ధికి మూలస్తంభాలుగా నిలిచాయని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో ఆయన కీలక పాత్రను గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా గుర్తుండిపోతాయని అన్నారు.ఆయన కుటుంబ సభ్యులకు, ఆత్మీయులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఆయన సేవలు దేశ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలుస్తాయని తెలిపారు.కార్యక్రమం ముఖ్యాంశాలు:ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బండి శ్రీకాంత్ యాదవ్, తాజ్ బాబా, బొబ్బిలి శేఖర్, నర్సింగ్ రావు, నజీర్ భాయ్, మీట్టు అంజయ్య, సంజీవ్ రెడ్డి, రాజు శ్రీధర్, ఉమన్నా, రాకేష్, జగదీష్ వర్ధన్, కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి ఆలోచనలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజాప్రయోజనాల పట్ల ఆయన చూపిన అంకితభావం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

# ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

/శేఖర్ రెడ్డి చౌటుప్పల్ ఆర్డీవో ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరంలోని శ్రీ ఆదిమహా విష్ణు దేవాలయం సమీపంలో ప్రభుత్వ భూమిని ఆర్డీవో శేఖర్ రెడ్డి పరిశీలించారు. ఆయన మాట్లాడాతూ ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే ఉపేక్షించే లేదని అన్నారు. ఆదిమహావిష్ణు దేవాలయం నుండి అల్లాపురం పోయే రోడ్డు నుండీ నిత్యం ఈ రోడ్డు గుండా ప్రజలు ప్రయాణాలు చేస్తూ ఉంటారని అటువంటి రొడ్డును కొందరు రైతులు ధ్వంసం చేయడం జరిగిందని అన్నారు. రోడ్డును ధ్వంసం చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించే లేదని ఆయన అన్నారు వెంటనే ఈ రోడ్డును క్లియర్ చేయాలని లేని పక్షంలో వారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.ఆయన వెంట చౌటుప్పల్ ఎమ్మార్వో హరికృష్ణ ఆర్ఐ రామిరెడ్డి దేవాలయ కమిటీ గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు ఉన్నారు.

# గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ పోటీలు

## రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతగా నిలవాలి పిసిసి సభ్యులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్ 27) సూర్యాపేట:





గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ క్రీడాపోటీలను ప్రభుత్వం నిర్వహిస్తోందని పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు.పిల్లలమర్రిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మైదానంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు సూర్యాపేట జిల్లా నుండి ఎంపికైన కబడ్డీ క్రీడాకారులకు కొప్పుల వేణారెడ్డి మాజీమంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఫోటో లోగోతో కూడిన టీ షర్ట్స్ అందజేశారు.ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడాకారులను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోందన్నారు. స్వతహాగా ఫుట్బాల్ క్రీడాకారుడైన సీఎం రేవంత్రెడ్డి క్రీడలను, క్రీడాకారుల ను ప్రోత్సహించడంలో భాగంగా రాష్ట్రంలో క్రీడా యూని వర్సిటీని సైతం ఏర్పాటు చేయబోతున్నారన్నారు. గత ప్రభుత్వం క్రీడలను పూర్తిగా విస్మరించిందన్నారు. క్రీడలకు, క్రీడాకారులకు నిలయమైన సూర్యాపేట జిల్లా ఎంతో మంది క్రీడల ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందారన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. రాష్ట్ర స్థాయిలో సత్తాచాటాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేని శ్రీనివాస్,12వ వార్డు కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్, పదో వార్డు ఇంచార్జీ చింత వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల తీవ్ర సంతాపం తెలిపిన జువ్వాడి కృష్ణారావు

**ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల**



మాజీ ప్రధానమంత్రి ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్ లో జరిగిన సంతాప సభలో మాట్లాడుతూ దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా చేసిన సేవలు తీసుకొచ్చినఆర్థిక సంస్కరణలు ఆర్థిక పటిష్ట భారత్ గా రూపాంతరం చెందడానికి కారకులయ్యారని ఆ తర్వాత ప్రధానమంత్రిగా 10 ఏళ్లపాటు దేశానికి ఎనలేని సేవ చేశారని అన్నారు మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని జువ్వాడి కృష్ణారావు అన్నారు ఇంతటి మేధావి మృతి భారతదేశ నికి తీరని లోటని జువ్వాడి కృష్ణారావు అన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కొంతమ్ రాజాం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ నయీమ్ మ్యాకల నర్సయ్య అన్నం అనిల్ పుప్పాల ప్రభాకర్ ఎంబేరి నాగభూషణం వసీం వసీద్ జిందమ్ లక్ష్మీనారాయణ ఏ ఆర్ అక్బర్ మున్ను షేక్ మొహ్మద్ తెడ్డు విజయ్ ఎడ్ల రమేష్ బోయిని నాగరాజ్ సోగ్రాబి ఎలిశెట్టి భూమరెడ్డి బన్న రాజేష్ జాగిలం భాస్కర్ దండవేని వెంకటేష్ కోట గంగాధర్ ముజబిత్ అయూబ్ యూట్యూబ్ రాజు రియాజ్ నేము రి భూమయ్య చిట్యాల లక్ష్మీనారాయణ రిజ్వాన్ సోహైల్ లింబాద్రితదితరులు ఉన్నారు

# ప్రజాసేవకే నా జీవితం అంకితం మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 27:



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రానికి చెందిన తాజా మాజీ జెడ్పిటిసి, ప్రముఖ సంఘ సేవకులు, ఆపద్బాంధవుడు మండల ప్రజల కష్టసుఖాల్లో, అనునిత్యం మండల ప్రజల సంక్షేమం కోసం పరితపిస్తూ ఆపద వస్తే నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్న మహేష్ గుప్తా. మండల అభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలను తన సొంత డబ్బులతో కొనసాగిస్తున్న దాన కర్ణుడు.అతి తక్కువ కాలంలోనే మండల ప్రజల మెప్పు పొందిన వ్యక్తిగా, మండల ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న యువ రాజకీయ నాయకుడిగా పబ్బ మహేష్ గుప్తా పేరు ప్రఖ్యాతలు సంపాదించడం జరిగింది. చిన్న పెద్ద తేడా లేకుండా అందరితో మమేకమై కలుపుగోలుతనంగా, చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరిస్తూన్నా మహేష్ గుప్తా.రాబోవు రోజుల్లో మండల ప్రజల ఆశీర్వాదంతో మరెన్నో సేవా కార్యక్రమాలను కొనసాగించాలని, మరెన్నో ఉన్నత పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా పబ్బ మహేష్ గుప్తా యువసేన యువసేన సభ్యులు, మరియు మండల ప్రజలు, అభిమానులు.



# ఓదెలలో సిపిఐ ఆధ్వర్యంలో శతజయంతి ఉత్సవాలు...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:

ఓదెల మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో పెద్దపల్లి జిల్లా సిపిఐ కార్యదర్శి తాంద్ర సదానందం ఆధ్వర్యంలో సిపిఐ శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించినారు జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ,, వందేళ్ల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల కోసమై పుట్టిన పార్టీ అని అన్నారు అలాగే పార్టీలో పని చేసిన సీనియర్ నాయకులకు శాలువాతో ఘనంగా సన్మానించినారు.ఈ కార్యక్రమంలో ఓదెల మండల సిపిఐ కార్యదర్శి కోడం స్వామి, సీనియర్ నాయకులు ఆది మధుసూదన్ రావు, సూత్రాల స్వామి, రామడుగు వెంకటేష్, నాంసానిపల్లి మాజీ ఎంపిటిసి వీరవేణి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# మనలను కాపాడే దేవుళ్ళు మన గ్రామ దేవుళ్ళు

**ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్**

శుక్రవారం అయ్యప్ప దేవాలయంలో1) మంచికంటి భాస్కర్ గుప్తా - ప్రమీలడాక్టర్ మంచికంటి వెంకటేశ్ -డాక్టర్ రాజేశ్వరికుమారుడు ఆశిక్ సాయి3) స్వర్గీయ డాకోజి రామకృష్ణ గారి జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని డాకోజి లక్ష్మి వారి కుమారుడు మని చరణ్ అన్నప్రసాద వితరణ నిర్వహించారుఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు అన్నప్రసాద వితరణ దాతలు మాట్లాడుతూ మన భారతదేశంలో గ్రామ దేవతలకు ప్రాముఖ్యత ఉంది మన గ్రామాలను గ్రామ ప్రజలను కాపాడే తల్లి గ్రామ దేవత అన్నారు అయ్యప్ప స్వామి కేరళలో వారి ఇంటి విలవేల్పుగా ప్రతి ఇంట్లో భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారు అయ్యప్పలకు అన్నప్రసాద వితరణ చేయడం వల్ల మాకు మా కుటుంబానికి స్వామివారి అనుగ్రహం ఎల్లప్పుడూ మాపై ఉండాలి ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి ఉపాధ్యక్షులు తుర్పటి శంకర్ గురుస్వామి ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి మరియు గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి ఉప్పు ఆంజనేయులు అంతటి రాము గౌడ్ సుక్క సుదర్శన్ పెద్దగోని రమేష్ గౌడ్ కంచరకుంట్ల వెంకట్ రెడ్డి కుంటల శశికాంత్ పల్సం రాజేష్ గౌడ్ గుండెబోయిన అంజయ్య యాదవ్ పాశం కృష్ణ చోల్లేటి గంట నాగరాజు పాశం సాయికిరణ్ కొలికిపోగు కిరణ్ తూర్పాటి వెంకటేష్ ప్రసాదం అనిల్ చెరుకుపల్లి వేణుమాధవ్ రెడ్డి కౌశిక్ రెడ్డి సుక్క రాంచరణ్ తూర్పాటి గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.





# మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మరణం భారతదేశానికి తీరని లోటు



కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్
ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

మల్లాపూర్ మండల్ వేంపల్లి గ్రామంలో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పోతూ శేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అకాల మరణానికి చింతిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్ పాల్గొని కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి ఘటించారు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అకాల మరణం భారతదేశానికి తీరని లోటని అన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ లు మిట్టపెల్లి జలపతి రెడ్డి,శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగారెడ్డి, లక్ష్మణ్,రఘు,రాజేష్,నారాయణ, ఆకిష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టి యులసి(క్యాబ్,డ్రైవర్స్, వర్కర్స్) యూనియన్

జిల్లా అధ్యక్షుడిగా కాసాని పాపయ్య గౌడ్ నియామకం
ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్ 27) సూర్యాపేట:





సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం(రెడ్ హౌస్)లో ఐఎన్టీయూసీ(క్యాబ్,డ్రైవర్స్,వర్కర్స్) జిల్లా అధ్యక్షుడిగా కాసాని పాపయ్య గౌడ్ ను నియమించినట్లు పీసీసీ సభ్యులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కాసాని పాపయ్య గౌడ్ మాట్లాడుతూ నా నియామకానికి కృషి చేసిన మాజీమంత్రి , సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి కి, ఏఐసీసీ సభ్యులు లిరాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కి, పీసీసీ సభ్యులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి కి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ కి,తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ కి, ఐ ఎన్ టి యు సి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరగాని నాగయ్య గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా కార్యవర్గం ప్రధాన కార్యదర్శి గౌస్ జిల్లా ఉపాధ్యక్షుడు ముజ్జు బాయ్, జంగం మహేష్, కార్యదర్శి కప్పల ఉపేందర్, కోశాధికారి బడుగుల చంద్రశేఖర్ యాదవ్ లు పాల్గొన్నారు.





# దేశం గొప్ప నాయకున్ని కోల్పోయింది

కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పోతు శేఖర్
ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

వేంపల్లి గ్రామంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వర్గస్తులైన మన భారత మాజీ ప్రధాని డా మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు గొప్ప ఆర్థికవేత్తను కోల్పోవడం చాల బాధాకరమని యువజన కాంగ్రెస్ కోరుట్ల ఉపాధ్యక్షులు పోతు శేఖర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కోరుట్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మిట్టపల్లి జలపతి రెడ్డి, అరకల గంగారెడ్డి, ఇస్లావత్ శంకర్, కనుక లక్ష్మణ్, అకీస్, రాజేష్, రఘునందన్, నారాయణ తదితరులు పాల్గొన్నారు..

# డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

కాంగ్రెస్ పార్టీ అనుముల మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జున సాగర్ నియోజక వర్గం: హాలియా: డిసెంబర్ :27



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీలో ప్రధాన కూడలి నందు కాంగ్రెస్ పార్టీ అనుముల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధానమంత్రి, దేశ ఆర్థిక సంస్కరణ రూపకర్త డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరనిలోటని అన్నారు. శ్రేణులందరూ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. వారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని, ఒక ఆర్థిక వేత్తగా, ఒక అధ్యాపడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా వారు దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పూడ్చలేనిదని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, వైస్ చైర్మన్ సలహాదారుడు పిల్లి ఆంజనేయులు, తక్కెళ్ళపల్లి సైదులు, అనేపాక శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీను, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నెరటి వెంకట్ రెడ్డి, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పాండు నాయక్, మైనార్టీ సెల్ నియోజవర్గ అధ్యక్షుడు మజాహార్ మోహినిద్దీన్, డైరెక్టర్ గౌస్, పాదిల కృష్ణ,యూత్ కాంగ్రెస్ అనుముల మండల అధ్యక్షుడు నకిరేకంటి సైదులు మాదిగ, మాజీ ఉపసర్పంచి పాంపాటి శ్రీనివాస్,నామిని సుధాకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఎడవల్లి రంజిత్, రావుల వెంకటేశ్వర్లు,వట్టి కోటి శ్రీనివాస్, పల్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి,చందు నాయక్, గార్లపాటి శేఖర్, నాగార్జున రెడ్డి, దండం రామ్ రెడ్డి,మనోహర్,పిట్టల కొండలు, అఖిల్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రఖ్యాత ఆర్థిక వేత్త రాజనీతజ్ఞుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్

/కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజక వర్గం శాసనసభ్యులు
ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్




మాజీ ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దూరదృష్టి గల నాయకుడు, ప్రఖ్యాత ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, భారతదేశ పురోగతికి ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటన్నారు. దేశానికి మన్మోహన్ సింగ్ చేసిన కృషి, దేశ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎప్పటికీ గుర్తుండి పోతుందన్నారు. మన్మోహన్ సింగ్ మరణంతో కాంగ్రెస్ పార్టీ ఒక సుశిక్షితుడైన సైనికుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ నిర్ణయమే తన నిర్ణయంగా శిరసావహించిన మన్మోహన్ సింగ్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సహచర ఎంపీ లతో కలిసి పోరాడుతున్న సమయంలో మాకు సపోర్ట్ గా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో కీలక పాత్ర పోషించారని, అయన ప్రధాని గా ఉన్న కాలంలో ఎంపీ గా వ్యక్తిగతంగా తనతో ఉన్న అనుబందాన్ని గుర్తు చేసుకున్నారు.సంక్షేమ పథకాలను ప్రజలకు హక్కుగా కల్పించిన ఘనత మన్మోహన్ సింగ్ కి దక్కుతుందని,విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, ఉపాధి హామీ చట్టంలి వంటి ఎన్నో చట్టాలు ప్రధాని మన్మోహన్ సింగ్ కాలంలోనే అమల్లోకి వచ్చాయని గుర్తు చేశారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. మన్మోహన్ సింగ్ చిత్తశు ద్ధి, ప్రజాసేవ పట్ల అంకితభావం మనందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. ఈ విషాద తరుణంలో ఆయన కుటుంబ సభ్యులకు, ఆత్మీయులకు రాజ్ గోపాల్ రెడ్డి తన సానుభూతి తెలిపారు.

# మహా మేధావి మన్మోహన్ సింగ్...

## ఆలింపూర్ మాజీ ఎంపిటిసి మొహమ్మద్ మసూద్




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండల కేంద్రంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కి ఘన నివాళులు అర్పించి మీడియాతో మాట్లాడుతూ మాజీ ప్రధాని ఆర్థిక సంస్కర్త డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి చెందడం దేశానికి తీరని లోటు దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేసిన నాయకుడు మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ తెలంగాణ ఏర్పాటులో కూడా సహాయపడ్డ విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు

# టీబీ రహిత సమాజ నిర్మాణం అందరి బాధ్యత...




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:క్షయ రహిత సమాజాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని దేశంలో 324 జిల్లాల్లో నిర్వహిస్తుందని అందులో పెద్దపెల్లి జిల్లా ఉందని దానిని పెద్దపల్లి జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని పెద్దపల్లి జిల్లా టిబి సీనియర్ చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి తెలిపారు. పెద్దపల్లి జిల్లా రాఘవపు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కొత్తపల్లి లో పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలోని కొత్తపల్లి గ్రామంలో ప్రభుత్వం నిక్షయ్ శిబిర్100 రోజుల పథకంలో భాగంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీమతి అన్న ప్రసన్న కుమారి ఆదేశాల మేరకు జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ కె,వి.సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో లో క్షయ శిబిరాన్ని నిర్వహించారు దీర్ఘకాలిక వ్యాధిగ్ర స్తులలో స్క్రీనింగ్ పరీక్షలు, లక్షణాలున్నటువంటి వారి నుండి కఫాన్ని సేకరించి ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి.పి.పి.ఎం కె.ప్రభాకర్,ఎం,ఎల్,హెచ్, పి, శ్రీ హర్ష ,హెచ్.ఈ.ఓ సాంబయ్య,తిరుపతమ్మఏ,ఎన్,ఎం. సరోజ, ఆశాలు సరోజ,స్వప్న మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షులుగా మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్



ప్రజా గొంతుకపెద్దపల్లి ప్రతినిధి: పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన మ్యాడగొని శ్రీకాంత్ గౌడ్ నియమించినట్టు

కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్ శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ,,నా పై నమ్మకంతో నాకు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ కి మరియు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలకి కృతజ్ఞతలు తెలిపారు.

# మాజీ ప్రధాని కి నివాళులు అర్పించిన నాయకులు

## మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం భారత మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణించడం కాంగ్రెస్ పార్టీకి, దేశానికి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆఫీస్, ప్రధాన చౌరస్తా ల వద్ద వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి, మన్మోహన్ సింగ్ అమరహే అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్లపాటు దేశ ప్రధానిగా గొప్ప సేవలందించారని ప్రశంసించారు. ఆర్బీఐ గవర్నర్గా, ఆర్థిక మంత్రిగా ఆర్థిక సంస్కరణలతో దేశ పురోభివృద్ధికి ఎంతగానో కృషి చేశారన్నారు.రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రిత్వ శాఖ సలహాదారుగా, ఆర్థికశాఖ ప్రధాన సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం చైర్మన్గా, ప్రధాని సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ చైర్మన్గా ఇలా ఎన్నో బాధ్యతలు నిర్వహించిన మన్మోహన్ సింగ్ గొప్ప మేధావి అని కొనియాడారు. ఆయన కలకాలం ప్రజలగుండెల్లోనిలిచిపోతారన్నారు. ఏ బాధ్యత నిర్వహించినాం ప్రతి చోటా తనదైన ముద్ర కనబరిచారని గుర్తు చేశారు. ఆయన దార్శనికత ఎప్పటికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, ఆముదల మల్లారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, మహాత్మ చారి, బాలకిషన్, ఎండి మసూద్, దాచేపల్లి నర్సింగరావు, జ్యోతి భాస్కర్, గుర్రపు బాలరాజు, అంబాల ఆగయ్యగౌడ్, సందెలరాములు, వేముల వెంకట్, పిన్నింటి బాపురెడ్డి, రామకృష్ణ, దాచేపల్లి రాజయ్య, దేవరకొండ రమేష్, బుచ్చిరాజు, అవధూత శ్రీనివాస్, అల్వాల రమేష్ , గంధమల కిష్టయ్య, గంగరబోయిన మహేందర్, చింతల కర్ణాకర్, అఖిల్ మాల ,అభి, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి బచ్చన్నపేట మండలఅధ్యక్షుడు నియామకం

# బచ్చన్నపేట మండల అధ్యక్షునిగా ఆరేళ్ల భాస్కర్..

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంతెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండల కేంద్రంలో బచ్చన్నపేట మండలం అధ్యక్షునిగా ఆరేళ్ల భాస్కర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రం అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక మాట్లాడుతూ రాష్ట్ర మన రజకుల హక్కుల పోరాటానికి ఈనెల 29 అనగా ఆదివారం రోజున జనగామ జిల్లా కేంద్రంలో తలపెట్టిన మహాసభకు బచ్చన్నపేట మండలం తరపున అందరు రజకులు ఏకతాటిపై తరలిరావాలని కోరారు. మండల అధ్యక్షునిగా ఎన్నికైన ఆరేల్ల భాస్కర్ మాట్లాడుతూ రజకుల హక్కుల కోసం నిరంతరం పాటుపడతానని పేర్కొన్నారు. అలాగే రజకుల హక్కుల సాధన కోసం బచ్చన్నపేట మండలం వివిధ గ్రామాలలో ఉన్న రజకులు ఇట్టి మహాసభకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మిన్నలాపురం జలంధర్, జిల్లా సలహాదారు మదలిపాటి రమేష్, జిల్లా జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ మల్లేశం, రజక సంఘం నాయకులు పోచంపల్లి నాగరాజు శివకుమార్, మిన్నలాపురం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

